## వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం

### – టిడిపి ఇన్చార్జి బండారు శ్రావణశ్రీ



శింగనమల మేజర్ న్యూస్: మండల పరిధిలోని మదిరేపల్లి గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ శుక్రవారం ఉదయం శుభోదయం కార్యక్రమంలో భాగంగా పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉదయాన్నే పంట చేనులలో కూలీ పనులు చేస్తున్న మహిళలు తో మాటామంతి నిర్వహించారు. శ్రావణిశ్రీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో అధిక రేట్లకు నిత్యావసర సరుకులు కొనలేక పోతున్న దృష్ట్యా, పేదలను ఆదుకునేందుకు సంవత్సరానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా బస్సు ప్రయాణం, నెల నెల మహిళలకు రూ.1500, ప్రతి విద్యార్థి కి తల్లికి వందనం కింద రూ.15,000 లు భవిష్యత్తు కు గ్యారెంటీ. చంద్రబాబు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కింద సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల కర పత్రాలు కూలీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు




కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం సామాజిక న్యాయ మహా శిల్పం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. కార్య క్రమంలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ పనికి నజీమున్నిసా సాదిక్, వైస్ చైర్మన్ కొమ్ము గంగాదేవి, కౌన్సిలర్లు కాసిం, కిన్నెర కళ్యాణ్ కుమార్, మునిసిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని దళితుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిందని, బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొ న్నారు. కార్య క్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కదిరి నియోజకవర్గం గాండ్ల పెంట మండలంలో కటారుపల్లి లో వేమన సమాధి అయిన ప్రాం తాన్ని సందర్శించి అక్కడ సమాధికి పూజలు నిర్వహించి తదనంతరం విశ్వ కవి వేమన విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగుల కుంట నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాకవి, విశ్వకవి యోగి వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దశాబ్ద కాలంగా పోరాటాలు చేస్తే గత సంవ త్సరం ఇదే కటా రుపల్లెలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందన్నారు. ఈ సంవత్సరం ప్రభు త్వంగానీ, ప్రజా ప్రతిని ధులు వేమనకు నివాళులర్పించడానికి కూడా రాలేద న్నారు. ఇది చాలా బాధాకర మని, సమాజానికి, దేశానికి ఎంతో ఉప యోగపడిన యోగి వేమన, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి లాంటి ఎంతోమంది రెడ్డి ప్రముఖులను రెడ్డి కులస్థులను ప్రభు త్వం, అన్ని రాజకీయ పార్టీలు విస్మరిం చాయని ఆరోపిం చారు. రాష్ట్రంలో 70 లక్షల పైచిలుకు వున్న రెడ్డి కులస్తులకు విలు వలేదని, రాజకీయ నాయకుడిని రాజకీయ పార్టీలను నమ్ముకునే దానికన్నా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యం లో రెడ్ల ఐక్యత కావా లని, రెడ్ల హక్కుల కోసం, రెడ్ల గౌరవం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బాబుల్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి హరినాథ్ రెడ్డి, నారాయణ రెడ్డి,జిల్లా నాయకులు చవ్వా శ్రీనివాస రెడ్డి,మధుసూదన్ రెడ్డి, అశోక్ రెడ్డి, దాసిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, ఓబుల రెడ్డి, రామ గంగిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఉద్యోగుల గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను వేగంగా పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 16 మంది ఉద్యోగుల నుంచి అర్జీలను డిప్యూటీ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో ఉద్యోగుల అర్జీలకు పరిష్కారం చూపించాలన్నా రు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ బాలాజీ, స్పందన తహసీల్దార్ మారుతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 193 చెరువులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే దుద్దుకుంట

### – కార్మిక కర్షక అభివృద్ధే.. నా ధ్యేయం
### – రైతుల అభివృద్దే జగన్ అన్న లక్ష్యం
### – జగన్ అన్న ప్రభుత్వం రైతు ప్రభుత్వం
### – ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి..



నల్లమాడ మేజర్ న్యూస్ : సంవత్సరాలుగా వెను కబడిన పుట్టపర్తి నియోజకవర్గ రైతుల కళ్లలో సంతోషం చూడాలనే లక్ష్యం తోనే హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా రూ. 864 కోట్లతో193 చెరువులకు నీళ్లు నింపడానికి ఈ బృహ త్తమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్టు చరిత్ర లో లేదు.. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. రాజ్యం బాగుంటేనే ప్రజలంతా సంతోషముతో ఉంటారు. నియోజ వర్గంలోని రైతుల బాగు కోసం దివంగత నేత రాజశేఖర్ రెడ్డి దీవెనల తో జగన్న సహకారంతో పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఆశీస్సు లతో రైతుల శ్రేయస్సు కోసం రైతుల అభ్యు న్నతి కోసం రైతుల అభివృద్ధి కోసం చెరు వులు నీళ్లు నింపు తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల ఇండ్లు మామిడి తోర ణాలతో పచ్చ తోర ణాలతో ధనధా న్యలతో వర్ధిల్లాలి,బీడు భూములను పచ్చని పొలాలుగా మార్చాలన్నదే నా లక్ష్యం అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. నాటకాలు, బూ, తెదేపా, పచ్చ మీడియా కు, పల్లె కు తెలుసని ఎద్దేవా చేశా రు. మరోసారి ప్రజల ను మభ్య పెట్టి ఓట్లు దండుకొవాలని చూస్తున్నారు. అని రైతు విజయ సంకల్ప యాత్ర లో బాగంగా ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరణ కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పుట్టపర్తి నియోజ కవర్గం లో ఎడారి ప్రాంతంగా గత ప్రభు త్వంలో గ్రామీణ ప్రాంతాలలో మంచి నీటి కొరత ఏర్పడి ఉందని ప్రస్తుత ప్రభు త్వంలో అలాంటి కొరతలేదని జగనన్న దీవెనలతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తు న్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అంది ఉంటేనే ఓటు వేయాలని తాము ధీమాగా ఓట్లు అడుగుతున్నామన్నారు. ఇంత మంచి చేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు నియోజకవర్గంలో 193 చెరువులకు నీరు అందించే బృహత్రమైన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారం భించడానికి నియోజ కవర్గ ప్రజల అదృ ష్టంగా భావిస్తున్నా నన్నారు. అనంతరం పాదయాత్రను ప్రారం భించి కార్యకర్తలు, నాయకులు నడుమ కోలాహలంగా రూట్ మ్యాప్ లో నడు చుకుంటూ పాదయాత్ర కొనసాగించడం జరిగింది. తొలత ఎను ములవారిపల్లి వద్ద నుంచి ప్రారంభించి చెండ్రాయునపల్లి, పాత బత్తలపల్లి, తోలేటి పల్లి, పుల్లగూరపల్లి, కమ్మవారి పల్లి,నల్ల సింగయ్య గారి పల్లి, నల్లమాడ క్రాస్, ఎద్దుల వాండ్ల పల్లి తండా, మూలప్ప గారి పల్లి, మస్క వంకపల్లి కురుమల గ్రామాలలో పాద యాత్ర కొనసాగిం చారు. దీనితో మొదటి రోజు పాదయాత్ర ముగిసింది. గ్రామాలలో పాద యాత్ర సందర్భంగా ప్రజలతో మమేకమై వారి బాధలను వింటూ పరిష్కార మార్గ చర్యలను ఎప్పటి కప్పుడు ఫోన్లో ద్వారా అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ కార్యక్రమం లో హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, కదిరి,పెనుకొండ ఎమ్మెల్యే లు సిద్దారెడ్డి, శంకర్ నారాయణ, పార్లమెంట్ సమన్వ యకర్త శాంతమ్మ, జడ్పిటిసి సభ్యుడు రామచంద్రారెడ్డి , పుట్టపర్తిమున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు నల్లమాడ మండల అధ్యక్షురాలు సునీత భాయి, మండల కన్వీనర్ కే. సూర్య నారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పొరకల రమణ, సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి, జిల్లా వ్యవ సాయ సలహా మండల సభ్యుడు రవిచంద్ర రెడ్డి, పలు మండలాల ఎంపిపి లు, జెడ్పీటీసీలు,కన్వీనర్లు,సచివాలయ కన్వీనర్లు, పోలింగ్ భూత్ కమిటీ ఇన్చార్జ్ లు, ఎంపీ టీసీలు,సర్పంచ్ లు, అనుబంధ సంఘాల అద్యక్షులు, వైయ స్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలిసినడుద్దాం.. ప్రగతి సాధిద్దాం : ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** కలిసి నడుద్దాం...ప్రగతి సాధిద్దామని ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శింగనమల నియోజకవర్గ నూతన ఇన్చార్జిగా నియమితులైన వీరాంజనేయులు ముందుగా శుభాకాంక్షలు తెలుపారు.రాష్ట్ర నాటక అకాడమీ చైర్పర్సన్ ప్రమీల భర్తగా ఆయన మీకు సుపరిచితమే. వీరిది శింగనమల మండలం బండమీద పల్లి గ్రామం.దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సామాజిక సమీకరణలకు, బడుగుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి . నిజానికి ఇది న్యాయం కూడా. ఇందులో భాగంగానే మన నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశంతో జగనన్న ఈరోజు మాదిగ సామాజిక వర్గానికే చెందిన వీరాంజనేయులు నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు. మొదట పార్టీ కార్యకర్తలం, సైనికులం ఆ తర్వాతే ఏదైనా. మన అధినాయకుడి మాట శిరోధార్యం. దీనికి తిరుగేలేదు. ఎందుకంటే మనందరికీ తెలుసు 2024 ఎన్నికలు మన పార్టీకే కాక ఈ రాష్ట్ర భవిష్యత్తుకు కూడా చాలా కీలకం. వ్యక్తుల్ని, వ్యవస్థల్ని, మీడియాని, కులాలని, అవసరాన్ని బట్టి పార్టీలని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అంశాలను తన గుప్పిట్లో పెట్టుకొని ఏదైనా చేయగల, దేనికైనా దిగజార గల వెయ్యి తలల రాక్షసుడితో జగనన్న యుద్ధం చేస్తున్నారు. ఈ రాష్ట్రం మళ్ళీ పెత్తందారుల చేతుల్లోకి పోకుండా ఉండాలంటే ఈ రాష్ట్ర ప్రజలను భ్రమల్లో ఉంచి అడ్డంగా దోచుకునే వారి పడగ నీడన పడకుండా ఉండాలంటేఈ రాష్ట్రంలోని పేదలంతా జగనన్న నీడలో సుభిక్షంగా ఉండాలంటే ఈ రాష్ట్రంలో బడులు ఆసుపత్రులు పోర్టులు పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే ఈ రాష్ట్రాన్ని చూసి దేశం మొత్తం గర్వించాలంటే మళ్లీ జగనన్నే కావాలి,మళ్లీ జగనన్నే రావాలి అనే నినాదంతో ముందుకు పోవాలన్నారు.సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయాన్ని అద్భుతమైన సమతుల్యతతో ముందుకు తీసుకెళుతున్న జగనన్న అడుగులో అడుగై మనందరం ముందుకు కదులుదాం.మన నియోజకవర్గం గురించి వస్తే, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి , నేను జగనన్న పార్టీ పెట్టినప్పటి నుంచి ఆయన కోసం మా వంతు పని చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నన్ని రోజులు అనేక కార్యక్రమాల పేరుతో మేము నియోజకవర్గమంతా తిరిగాము. ఇక్కడి ప్రజల కన్నీటి కష్టాలను కళ్లారా చూశాము. అందుకే పద్మావతి గారు ఎన్నికల్లో శింగనమల చెరువు లోకలైజేషన్ మొదలుకొని నీటి సమస్యనే ప్రధాన హామీగా ఇచ్చారు. ఈ క్రమంలోనే నీటికి సంబంధించి శక్తికి మించిన విజయాలను సాధించారు.శింగనమల చెరువు లోకలైజేషన్ ,హంద్రీనీవా నుంచి నియోజకవర్గంలోని చెరువులకు నీటి కేటాయింపు,జి ఎన్ ఎస్ ఎస్ నుంచి పుట్లూరు, సుబ్బరాయ సాగర్, కోమటికుంట్లకు రూ. 250 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ , నార్పల కూతలేరు బ్రిడ్జి,కొర్రపాడులో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల,ఈస్ట్ నరసాపురంలో బీసీ బాలికల గురుకుల పాఠశాల,ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న శింగనమల–గార్లదిన్నె రోడ్డు, నాయన పల్లి క్రాస్ – బొందలవాడ రోడ్డు, మరెన్నో గ్రామాలకు రోడ్లు ,అనుమతుల దశలో ఉన్న సింగవరం దగ్గర హై లెవెల్ బ్రిడ్జి, చింతకాయ మంద, చిలమకూరు, శింగనమల మరువ వంకర దగ్గర బ్రిడ్జి లు, రూ. 2 కోట్ల వరకు సీఎంఆర్ఎఫ్ ,శింగనమల, పుట్లూరుకు కొత్త సర్కిల్ స్టేషన్ల ఏర్పాటునియోజకవర్గం మొత్తాన్ని ఒకే డీఎస్పీ పరిధిలోకి తీసుకురావడం మొదలైనవి.ఇవి కాక వ్యక్తిగతంగా మంచినీటి ప్లాంట్ల ఏర్పాటు, చేతనైనంత ఆర్థిక సహాయాలు చేస్తూ వచ్చారు. ఇంతకుముందు కంటే ఎక్కువగా కలిసికట్టుగా పోరాడాలన్నారు.



# బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా కార్యవర్గం ఎంపిక

## - జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్



తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:
భారతీయ జనతా పార్టీ గిరిజన (ఎస్టి) మోర్చ జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం ఎంపిక చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా ఎస్టి మోర్చాలో అధ్యక్ష కార్యదర్శులు తో పాటు 33 మందిని ఎంపిక చేసినట్లు గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి ఎం.జనార్ధన్ తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాలతో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ చంద్రప్ప సూచనలు మేరకు జిల్లాలోని అన్ని మండలాలలోని ఎస్టీ లకు జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, నూతనంగా ఎంపికైన ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుండాల నాయక్, జిల్లా కన్వీనర్ కొత్తపల్లి అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి డిటి వరప్రసాద్, ఎస్టి మోర్చా ఇన్చార్జి పెనుబల చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నూతన కమిటీని ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఎంపికైన నూతన కమిటీ రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# "రా... కదలిరా"కు హాజరైన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



తిరుపతి, మేజర్ న్యూస్: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన "రా కదలిరా" కార్యక్రమానికి జనసేన పార్టీ ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన టిడిపి అధినేత చంద్రబాబుకు పుష్పగుచ్ఛమిచ్చారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం రావాలని ఆయన ఆకాంక్షించారు.

# బలరాం రెడ్డి సేవలు చిరస్మరణీయం : విసి శ్రీకాంత్ రెడ్డి



తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:
శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించిన నాటి నుంచి ఎం. బలరామరెడ్డి సేవలు చిరస్మరణీయని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఎస్వీయూ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో శుక్రవారం బలరామరెడ్డి ధర్మనిధి ఉపన్యాసం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్వీయూ విసి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్వీయూ స్థాపించిన నాటి నుండి దాదాపు 20 సంవత్సరాలు పాటు సిండికేట్ మెంబర్, సెనేట్ మెంబర్ గా యూనివర్సిటీకి బలరామరెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. నేడు యూనివర్సిటీ ఇంతలా అభివృద్ధి చెందిందంటే మహనీయులై కారణమని తెలియజేశారు. ఆత్మీయ అతిథి ప్రధాన వక్త ఎం రమేష్ మాట్లాడుతూ తమిళనాడులో తెలుగు జానపద సాహిత్యం మాత్రమే మిగిలి ఉందని, దానిని స్వీకరించి ప్రచురిస్తే లక్షల పేజీలో వస్తాయన్నారు. తమిళనాడులో తెలుగు జానపద కళలు నేటికీ సజీవంగా ఉన్నాయన్నారు. అక్కడ వేమన పద్యాలకు దేవుని మంత్రాలుగా పూజిస్తారన్నారు. సభ అధ్యక్షులు పుట్టా మునిరత్నం రెడ్డి మాట్లాడుతూ పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.జయరామరెడ్డి, బలరామరెడ్డి మెమోరియల్ సొసైటీ స్థాపించారని నేడు 14వ వర్ధంతిని ఆయన ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. అనంతరం ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి, ఆచార్య జి జయ చంద్ర ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి పద్మనాభం, ఆచార్య కేటి రామకృష్ణారెడ్డి, ఆచార్య ఆర్ రాజేశ్వరమ్మ, డాక్టర్ ఎం పెంచల ప్రసాద్ పాల్గొన్నారు.

# కుల గణన ప్రారంభం

వరదయ్యపాలెం, మేజర్ న్యూస్: మండల పరిధిలో కుల గణన ప్రారంభం అయింది.సర్వేలో నిర్లక్ష్యం లేకుండా కులగణన చేయాలని ఉన్నత అధికారులు, సచివాలయ సిబ్బందికి ఆదేశాలు అందజేసి ఉన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన కులగణన కార్యక్రమంలో ఇందిరానగర్ పంచాయతీలోని సిబ్బంది సర్వే నిర్వహించారు. ప్రజలు అందించిన సమాచారం ప్రకారం నమోదు చేశారు. ఆన్లైన్ లో సమస్యలు,సిగ్నల్ సమస్యలు తలెత్తినపుడు అందుకు ప్రభుత్వం పరిష్కారంను చూపెట్టింది.



# లక్ష కుంకుమార్చన కరపత్రాన్ని ఆవిష్కరించిన పెద్దిరెడ్డి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్ :** మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానములో నేడు వై.కా.పా రాష్ట్ర కార్యదర్శి పెద్ది రెడ్డి మరియు ఛైర్మన్ నాగరాజ రెడ్డి ఆద్వర్యంలో త్వరలో జరుగబోవు బహిరంగ వేలములు, అభివృద్ధి పనుల గురించి మరియు లక్ష కుంకుమార్చన కరపత్రముల ఆవిష్కరణ మొదలైన కార్యక్రమములు జరిగినవి మరియు ఉచిత అన్నదానము చేయడము జరిగినది. ఈ కార్యక్రమము నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వారము ఉచితముగా సి.యస్. నవీన్ కుమార్ మరియు మిత్రులు, పలమనేరు వారు అన్నదానమునకు కూరగాయలను విరాళముగా ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు భాస్కర్ రెడ్డి, రాజేష్, జి.భారతి, దేవస్థాన కార్యనిరహణాధికారి చంద్రమౌళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే పరిశీలించిన ఎంపీడీవో



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:**
నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే ను పెద్దపంజాణి మండలంలోని లింగాపురం గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో అబ్దుల్ రెహమాన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కులగణన సర్వే చేస్తున్న అధికారులకు తగు సూచనలు చేశారు . ప్రజలు అందరూ ఈ కులగణన సర్వేకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు.

## రా కదలి రా బహిరంగ' సభను విజయవంతం చేయండి - సవితమ్మ

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 25 వ తేదీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 'రా కదలి రా బహిరంగ' సందర్భంగా పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కర్నూలు జిల్లా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిలతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పత్తికొండ నియోజకవర్గ పరిశీలకులు సవితమ్మ తెలియచేశారు. అనంతరం కర్నూల్ జిల్లా నాయకులు బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు.

# కిషన్ చందుకు సన్మానం

వెదురుకుప్పం, మేజర్ఫ్ న్యూస్:
గంగాధర నెల్లూరు నియో గుజకవర్గం శ్రీరంగరాజపురం మండలం మంగుంట గ్రామములో నూతనంగా నిర్మించిన ఆవుదేవర ఇరగలమ్మ దేవాలయ కార్య నిర్వహకులు శుక్రవారం ఎన్నారై కోఆర్డినేటర్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగురుసాల కిషన్ చందును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆవుదేవర ఇరగలమ్మ దేవాలయ మండల మహోత్సవం కార్యక్రమంలో దాతల శిలాఫలకాన్ని కిషన్ చందు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యనిర్వతులు సిద్దయ్య శెట్టి, మంగుంట తెలుగుదేశం బూత్ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి ఉన్నారు.



**కిషన్ చందును సన్మానిస్తున్న ఆలయ నిర్వహకులు**

## మొదటి పేజీ తరువాయి...

# దొంగ ఓట్లు తొలగించి

# పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

తీసుకు వచ్చినప్పటికీ కూడా వాటిపైన చర్యలు తీసుకోక 90 శాతం వరకు తిరిగి ముసాయిదా జాబితాలలో రావడం జరిగి ందని , ఇది తప్పు కదా అని ప్రశ్నించారు. భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనలను అధికారులు తుంగలోకి తొక్కడం పద్ధతి కాదని విమర్శించారు. ఆ తర్వాత కూడా తెలుగుదేశం పార్టీ తరపున పలు మార్లు తమ కలెక్టర్ దృష్టికి ఇతర ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చి చనిపోయిన ఓటర్లను జాబితా నుండి తొలగించమని కోడినప్పటికీ ఫలితం లేకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా దొంగ ఓటర్లను జాబితాలలో నుండి తొలగించమని, తప్పుడు సమాచారంతో ఫార్మ్ 6 లతో ఓటరు నమోదుకు అధికార పార్టీ నాయకుల నుండి వేల సంఖ్యలో దరఖాస్తు చేయబడినవని, తెలుగుదేశం పార్టీ ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓటర్లను తొలగించడం కొరకు అధికార పార్టీ నాయకులు అండతో అధికార పార్టీ కార్యకర్తలు తప్పుడు వివరాలతో ఫార్మ్ 7 దాఖలు చేసియున్నారని వివరించారు. వీటిపైన తాము అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ తొలగించినట్లు, చర్యలు చేపట్టినట్టు సమాచారం లేదని తెలిపారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చనిపోయిన వారివి నివాస ప్రాంతంలో లేని ఓటర్లను తొలగించి పారదర్శకతమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలని వారు కోరారు. ధర్నా అనంతరం టిడిపి నేతలు జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ , మాజీ మేయర్ కటారి హేమలత, పూతలపట్టు ఇన్చార్జ్ మురళీమోహన్ గంగాధర్ నెల్లూరు ఇన్చార్జ్ థామస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్ర ప్రకాష్, సప్తగిరి ప్రసాద్, సి.ఆర్ రాజన్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చెన్నకేశవ నాయుడు, వెంకటేష్ యాదవ్, కాజూరు రాజేష్, త్యాగరాజన్, మేషక్, శశికర్ బాబు, దుర్గా చౌదరి, ప్రభు తేజ, రాజశేఖర్ బాబు, కుమార్ యాదవ్, శోభన్, గురేష్, వెంకటేష్ యాదవ్ కాజూరు రాజేష్, పలువురు మాజీ కార్పొరేటర్లు, జనసేన నేతలు ఆరని కవిత శోభ శరవణ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థలాన్ని సందర్శించిన

# డివిజనల్ రైల్వే మేనేజర్

డివిజనల్ రైల్వే మేనేజర్ కు వివరించారు.అదే విధంగా ఎమ్మెల్సీ భరత్ మినీ రైల్వే బ్రిడ్జి ను కుప్పంలోని 101 రైల్వే గేటు మీదుగా నిర్మించుటకు అనుమతులతో పాటు బ్రిడ్జి ను మంజూరు చేయాలని వినతి పత్రంను అందజేసారు . దీనిపై డి ఆర్ ఎం స్పందిస్తూ లైట్ ఆర్.ఓ.బి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలనీ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 5 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని నిధులు రాష్ట్ర ప్రభుత్వం బరిస్తూ ప్రతిపాదనలు పంపి మంజూరుకు పరిశీలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు, కౌన్సిలర్ సోము శేఖర్, వెంకటేష్, మురుగేస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధులకు

# శ్రీవారి దర్శనం

బస్సులను సమకూర్చారు. ఈ ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఏ.సూర్యకుమరి దగ్గరుండి అధికారులకు ప్రజాప్రతినిధులకు బస్సులు ఏర్పాటు చేసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు పంపారు. ఆమెతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ సీఈఓ పి.ప్రభాకర రెడ్డి, తిరుపతి డిఆర్వో పెంచల కిషోర్ కుమార్ ఉన్నారు.

# ప్రజా ఆదరణ లేక దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్న వైసిపి

**– తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్**




తిరుపతి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో అవకతవకలు, అధికార పార్టీకి కొమ్ముకాసిన అధికారులపై చర్యలకు కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) ఉపక్రమించింది. తొలి వికెట్ అన్న మయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ఆయనపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిసింది. తిరుపతి మున్సిపల్ కమిషనర్ గా ఉన్నప్పుడు ఆయన తన లాగిన్ పాస్వర్డ్ వైసీపీకి చెందిన వ్యక్తులకు అప్పగించారు. తిరుపతి ఉప ఎన్నికలో ఆయన రిటర్నింగ్ గా కూడా ఉన్నారు. సదరు వ్యక్తులు ఆ లాగిన్లో నుంచి 30 వేల కార్డు లు డౌన్లోడ్ చేసి, వాటి ద్వారా దొంగ ఓటర్ కార్డులను సృష్టించారు. అప్పటి నుంచే ఆయనపై నిగ పెట్టిన ఈసి ఆయన లాగిన్ నుంచి ఎన్ని వేల కార్డులు డౌన్లోడ్ చేశారు. ఏయే పేర్లు మార్చాడు. ఎన్నిసార్లు లాగిన్ అయ్యారు డేటా మొత్తం సేకరించింది. ఈ నెల 9, 10వ తేదీల్లో జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావే శలలో ఈ విషయాన్ని ఈసీ బయటపెట్టింది. అక్రమ లాగిన్ వ్యవహారం పై నేరుగా సమావేశం లోనే ఆయన్నే ప్రశ్నించింది. ఈ సీ అడిగిన ప్రశ్నలకు ఆయన వద్ద సమాధానం కూడా లేదు. సమయంలో మీ లాగిన్ మీ వద్దనే ఉందా.. లేదా.? ఆ లాగిన్ నుంచి 30 వేల మందికి సంబందించిన దొంగ ఓటర్ కార్డులను సృష్టించిన విషయం మీ దృష్టికి వచ్చిందా.? అని ప్రశ్నించారు. ఆయన వద్ద సమాదానం లేకపోవడంతో ఈసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అదికార పార్టీకి కొమ్ముకాసినందుకు మరో ఐఏఎస్ బలై పోయారూ తిరుపతి లోకినభ ఉప ఎన్నికల్లో విజయం కోసం వై ఎస్ ర్ సీపీ అనేక అడ్డదారులు తొక్కింది. ముఖ్యంగా దొంగ ఓటర్ కార్డులపై తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు దొంగ ఓటర్ కార్డులతో కొన్ని బస్సులను పోలీస్ వారికి అప్పగించడం జరిగింది వారు చర్యలు తీసుకోలేదు. ఈ వ్యవహారంపై ఈసీకి అనేక ఫిర్యాదులు చేసాము. అప్పటి నుంచి కమిషన్ పై పూర్తి స్థాయిలో ఆరా తీయడం మొదలుపెట్టింది. గిరీషా ఎన్నికల కమిషన్ లాగిన్ పాస్వర్డ్ ను స్థానిక అధికార పార్టీ నాయకులకు ఇవ్వడంతో వారు అనేక పర్యాయాలు లాగిన్ ను ఓపెన్ చేసి బోగస్ వాటర్ కార్డులును సృష్టించారు. దొంగ వాటర్ కార్డులు సృష్టించిన మరియు తిరుపతి పార్లమెంట్ లోక్సభ ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసేందుకు ఎవరైతే అప్పటి అధికారులు సహకరించారో వారిపై కూడా విచారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ను మీడియా మిత్రుల ద్వారా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కార్పొరేటర్ఆర్ సి మునికృష్ణ, తెలుగు యువతరాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు, సీనియర్ నాయకులు ఊక విజయ్ కుమార్, జిల్లా కమిటీ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, రాజయ్య, బీసీ నాయకులు సుబ్బు, వెంకి, రాము,మునికృష్ణతదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ తీర్థ్‌లో భాగంగా
# 'దేవాలయాలలో శుద్ధి' కార్యక్రమం

**– బిజెపి నేత కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ, దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు, రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సూచనలతో రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలతో కలసి స్థానిక బంగారమ్మ గుడి యొక్క పరిసరాలను శుభ్రం చేసి, సమీపంలో గల శ్రీ వీరాంజనేయ స్వామి ఎత్తయిన విగ్రహ మూర్తిని పాలాభిషేకం శుద్ధి చేసిన అనంతరం కోలా ఆనంద్ కుమార్ ఉత్సవ మూర్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ్ కార్యక్రమాన్ని మకర సంక్రాంతి రోజు నుంచి 22వ తేదీ వరకు దేశంలోని అన్ని దేవాలయాలల్లో పరిశుభ్రతకు పెద్ద ప్రాధ్యాన్యత ఇచ్చి మన పరిసరాల్లో ఉన్న దేవాలయాలల్లో శుద్ధి చేసుకుని 22న ఒక దీపావళి పండగ వాతావరణంలా మలుచుకొని ప్రతి ఇంటిలోనూ, ప్రతి దేవాలయాలల్లో ప్రమిదలతో ఐదు దీపాలు వెలిగించి శ్రీ రామ నామ జపం చేయాలని నరేంద్రమోదీ పిలువుగా కోలా ఆనంద్ కుమార్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్ఛా సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి అయ్యప్ప, ఓబీసీమోర్ఛా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, కన్నా వెంకటేస్వర్లు, బీజేపీ సీనియర్ నేతలు జి.వి. ఆమర్నాథ్, పగడాల ప్రతాప్, ఇమ్మిడిశెట్టి మోహన్, యువమోర్ఛా నేతలు తానికొండ్ల భరత్ నాయుడు, సజ్జ హరీష్, కటికం చంద్, తిరువీధుల రాజా నరసింహన్, శివనాధపాలెం కుమార్, కోలా మురళి, కుమార్ సింహా, పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ఆరోగ్య పథకం పేదలకు ఒక గొప్ప వరం



గుడిపాల, మేజర్ న్యూస్: జగనన్న సురక్ష ఆరోగ్య పథకం పేదల ఆరోగ్యానికి ఒక గొప్ప వరమని ఎంపీపీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గుడిపాల మండల కేంద్రంలో వసంతపురం గ్రామపంచాయతీలో జడ్పీ ఉన్నత పాఠశాల నందు సర్పంచ్ రజనీకాంత్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మరియు జడ్పీ వైస్ చైర్మన్ రమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా పేద ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తుందని అందుకే ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు .విద్యా, వైద్యము జగన్మోహన్ రెడ్డికి రెండు కళ్ళు లాంటివని ప్రతి పేదవాడు సంతోషంగా జీవించడమే తన కర్తవ్యం అని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు .ఈ కార్యక్రమంలో సర్పంచి రజనీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో భద్రత కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు కుటుంబంలో ఎవరికైనా బాగోకపోతే వారి పిల్లల్లో బంధువుల్లో ఆసుపత్రికి తీసుకెళ్తారని అదే ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే ఆర్థిక భారం పడుతుందన్నారు ఇలాంటి పరిస్థితి పేదలకు ఎదురు కాకూడదు అనే ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రమ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు కాదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి వైద్య బృందం పరీక్షలు నిర్వహించి తగిన మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు కంటి పరీక్షలు పరీక్షించిన తర్వాత కళ్లద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమం అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ రమ్య ,ఎంపీపీ ప్రసాద్ రెడ్డి వసంతాపురం సర్పంచి రజనీకాంత్ ,మండల కన్వీనర్ల సాయి, తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ,ఎంపీటీవో రాజశేఖర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ ప్రభావతి దేవి, డాక్టర్ సంధ్యా జాన్ ,చంద్ర మొగులేష్, ఉదయ్ ,అంగన్వాడి సూపర్వైజర్ స్వర్ణలతాదేవి, జబా సిస్టర్ వైద్య బృందము మరియు అంగన్వాడీ టీచర్లు ,ఆశా వర్కర్లు ,సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి కార్యకర్తలు శ్రీరాములు సురేందర్ రెడ్డి కిషోర్ కొత్తపల్లి సాయి వైసీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రా.. కదలిరా సభకు తరలిన తిరుపతి నేతలు



తిరుపతి, మేజర్న్యూస్ : వెంకటగిరిలో జరిగిన టిడిపి రా కదలిరా సభకు శుక్రవారం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా 45వ డివిజన్ ఇంచార్జ్ సత్తు మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా మనమంతా సైనికులు లాగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. సభకు వచ్చిన జనం చూస్తుంటే ఇప్పుడే అధికారంలోకి వచ్చినంత ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 45 డివిజన్ అధ్యక్షులు లోకనాథం యాదవ్, గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, సుజాత ఐసమ్మ, నాయుడమ్మ సూరిబాబు, యువరాజు పాల్గొన్నారు.

# ఘనంగా ఉరుసు

రేణిగుంట, మేజర్ న్యూస్:
షరీఫ్ లో జరుగుతున్న హాజరత్ ఖ్యాజా గరిబ్ వారి 812 వ ఉరుసు మహోత్సవ శుభ సందర్బంగా ప్రతియేటా అదే భక్తి శ్రద్ధలతో రేణిగుంట కు చెందిన ఇరానీ ఖాదర్ వంశస్థులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలు, నిష్టతో, చెట్వే ఫాతేహ, కార్యక్రమాన్ని , ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు గురువులు అందరూ కలిసి ఫతీయా చేసి అల్లా యొక్క ప్రార్థనలను జరిపి అనంతరం వందల సంఖ్యలో విచ్చేసే భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో అందజేస్తారు. లేట్ మదన్ ఖాన్ సతీమణి తమ పిల్లలతో ప్రతి ఏటా ఈ యొక్క ఉర్సు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా తమ కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్క పేద ప్రజలకు భాగ్యాన్ని కల్పించి అల్లా ఆశీస్సులను వారిపై ఉండేలా ప్రార్థనలు చేశారు. ఈ నేపథ్యంలో రేణిగుంట పట్టణానికి చెందిన డాక్టర్ షేక్ ఫరీద్ బాబా వారి కుటుంబ సమేతంగా ఉర్సు మహోత్సవంలో



పాల్గొని అల్లా ఆశీస్సులు పొందారు. ఇరానీ ఖాదర్ కుటుంభం సభ్యులకు రాబోయే రోజుల్లో అంతా మంచే జరిగి అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను, అల్లా కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ధన్యవాదాలు తెలిపారు.

# బోయకొండపై అన్నదాన శిబిరం

చౌడేపల్లి, మేజర్న్యూస్: మండలంలోని శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో శు క్రవారం అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ప్రతి శుక్రవారం భక్తులకు ఉచిత అన్నదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి ఉచిత అన్నదాన ప్రసాదానికి పలమనేరు కు చెందిన సిఎస్ నవీన్ కుమార్ అతని మిత్రులు కూరగాయలను విరాళంగా అందించారు పెద్దిరెడ్డి ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేళము అభివృద్ధి పనుల గురించి వివరించారు లక్ష కుంకు మార్చన కరపత్రములను ఆవిష్కరించారు ఈవో చంద్రమౌళి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు భాస్కర్ రెడ్డి రాజేష్ భారతి ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## బోగస్ ఓట్ల సూత్రధారులను కఠినంగా శిక్షించాలి

### ఆర్కాట్ కృష్ణప్రసాద్



తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్: జరిగిన అన్ని ఎన్నికల్లో అధికార పార్టీకి అండగా నిలిచి దొంగ ఓట్లను ప్రోత్సహించి సూత్రధాలుగా వ్యవహరించిన అధికా రులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ప్రతిపక్ష నాయకులు ఫిర్యాదును కేంద్ర ఎన్నికల కమిషన్ సుమోటోగా స్వీకరించి గతంలో అధికారులు చేసిన తప్పిదాలను గుర్తించాలని కోరారు. శుక్రవారం అనంత వీధిలోని బీఆర్ఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తిరుపతి ఆర్ఓగా పనిచేసిన ప్రస్తుత అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిందన్నారు. ఇప్పుడు కూడా కొంతమంది అధికారులు అధికార పార్టీకి అండగా నిలిచి బోగస్ ఓట్లు భారీగా చేర్చరని, దీనిపై ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా పరిశీలించి బోగస్ ఓట్లకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తూవుంటే దొంగే దొంగా దొంగా అన్న చెందంగా తయారైందని, బాధ్యతతో మెలగవలసిన ప్రభుత్వ అధికారులు బోగస్ ఓట్ల విషయంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం శోచనీయమన్నారు. బోగస్ ఓట్ల అసలు సూత్రధారులను కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## వైయస్సార్సీపి అభ్యర్థిగా నారాయణ స్వామికి టికెట్ కేటాయించాలి

### లేకపోతే మూకుమ్మడిగా పదవులకు రాజీనామా చేస్తాం



కార్వేటినగరం, మేజర్ న్యూస్: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణ స్వామికి పార్టీ టికెట్ ఇవ్వాలని ఎంపీపీ లతా బాలాజీ మండల నాయకులు అన్నారు. వీటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ రాత్రి ప్రకటించిన ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థిగా నారాయణస్వామి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్డెప్పను ప్రకటించడంతో మంత్రి నారాయణస్వామి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చేశారని, ఐదు సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేశారని. గతంలో గడపగడపలో స్పందన వచ్చినట్లు అనిపిస్తారు, నారాయణస్వామి తోనే నియోజకవర్గ అభివృద్ధితోపాటు ఆరు మండలాల్లోనే ప్రతి ఒక్కరితో పేరు పెట్టి పిలిచే సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అందువల్ల మరోసారి డిప్యూటీ సీఎం నారాయణస్వామికి ఎమ్మెల్యే సీటును కేటాయించాలని కోరారు. ఇక్కడ ఎమ్మెల్యేగా నారాయణస్వామిని చిత్తూరు ఎంపీగా రెడ్డప్ప గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ అధిష్టానం కూడా స్థానిక నాయకుల మాటలను గౌరవించి గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణస్వామికి పేరును ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో నారాయణస్వామి దయతో పదవులు పొందిన తామందరూ రాజీనామాకు సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ధనుంజయ వర్మ, ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు గోపి, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి ఎస్సీ సెల్ నాయుడు గోపి, ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌కు ఆ అర్హత లేదు

### - శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీలు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగాన్ని కాకుండా, తన సొంత రాజ్యాంగాన్ని



రాష్ట్రంలో అమలు చేస్తున్న సీఎం జగన్ కు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదని శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీలు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 39వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి నాయకులు రేవతి, శోభ సంయుక్తంగా మాట్లాడుతూ అంగన్వాడీలు రాజ్యాంగ బద్ధంగా సమ్మె చేస్తుంటే సీఎం జగన్ ఎస్మాస్త్రాన్ని ప్రయోగించి ఉక్కు పాదంతో అణిచివేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. ఓ వైపు అంగన్వాడీలు పండగలను సైతం పక్కనపెట్టి నిరవధిక సమ్మె చేస్తుంటే షోకాజ్ నోటీసులు పంపి వేడుక చూశారంటూ మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే లెక్కలేని వ్యక్తికి 125 అడుగులు బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. సిఐటియూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, రాజా తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

### పదేళ్లపాటు కొనసాగుతున్న ఈ హోదా : జేఈవో సదా భార్గవి



తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్: శ్రీపద్మావతి డిగ్రీ, పిజి, ఎస్వీ, ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 10 సంవత్సరాల పాటు అటానమస్(స్వయంప్రతిపత్తి) హోదా మంజూరు చేసిందని జేఈవో సదా భార్గవి తెలిపారు. శ్రీపద్మావతి అతిథి భవనంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33 విద్యా సంస్థలలో మూడు కళాశాలలకు అటానమస్ హోదా లభించినట్లు చెప్పారు. ఈ హోదా వల్ల టీటీడీ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యాప్రమాణాలు, కళాశాలల అభివృద్ధికి స్వతహాగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యావిధానం, పరీక్షల నిర్వహణ, పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సిలబస్ లో మార్పులు చేసుకోవడానికి వీలవుతుందని చెప్పారు. తద్వారా విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గుతందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సామాజిక సేవా దృక్పథంతో విద్యా బోధన, ఆధునిక సాంకేతికత ఆధారంగా కోర్సుల నిర్వహణ, మెమరీ బేస్డ్ విద్యావిధానం ఏర్పాటుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ప్రాంగణ ఎంపికలకు ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకు వస్తామని వివరించారు.

#### కళాశాలల చరిత్ర ఇదే..

రాయలసీమ జిల్లాలకు చెందిన నిరుపేద పిల్లల విద్యా అవసరాలను తీర్చడానికి తిరుపతిలో వివిధ విద్యా సంస్థలను టీటీడీ ఏర్పాటు చేసింది. ఇందులో 1945లో 80 మంది విద్యార్థులతో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం కళాశాల నిర్వహిస్తున్న 22 కోర్సులలో 2,700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2022 సెప్టెంబర్ 13న కళాశాల న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు పొందింది. 1952లో శ్రీపద్మావతి డిగ్రీ, పిజి కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం కళాశాల నిర్వహిస్తున్న 26 కోర్సులలో 2,800 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2022 మే 10న కళాశాల న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు పొందింది. 1952లో ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం కళాశాల నిర్వహిస్తున్న 19 కోర్సులలో 1,850 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2023 మార్చి 30న కళాశాల న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు పొందింది.

#### చైర్మన్, ఈవో అభినందన..

టీటీడీకి చెందిన ఎస్‌పిడబ్ల్యు, ఎస్వీ, ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హోదా లభించడానికి కృషి చేసిన టీటీడీ జేఈవో సదా భార్గవి, విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి, టీటీడీ విద్యా సంస్థల సలహాదారు మోహన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాళ్ళు డాక్టర్ టి.నారాయణమ్మ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మహదేవమ్మ, కళాశాల అధ్యాపక బృందాన్ని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



## పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు చేపట్టాలి

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: పోలింగ్ కేంద్రాల్లో కనీస అవసరాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని వెదురుకుప్పం తహసిల్దారు, ఎంపీడీవో కోరారు. సాధారణ ఎన్నికల సంబంధించి వెదురుకుప్పం మండలములో గుర్తించిన 41 పోలింగు కేంద్రలలో మౌలిఖ సదుపాయల ఏర్పాటు పై సెక్టోరియల్ అధికారులు మరియు సంబందింత పాఠశాల ప్రధానోప్యాదాయులతో ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, తహసిల్దారు లక్ష్మీనారాయణ సమీక్ష సమావేశము నిర్వహించారు. మండలములోని 41 పోలింగ్ కేంద్రలకు గాను పోలింగు 26 కేంద్రాలలో నీరు, మరుగుదోడ్లు, విద్యుత్, సౌకర్యాలు మొదలగునవి అవసరమని గుర్తించి. వీటిని సంబందింత పాఠశాల నిధులతో చేపట్టి జనవరి 27తేదిలోపల పూర్తిచేయవలయునని తెలిపినారు. చేపట్టబోయే పనులకు సంబంధించి నిధులు పాఠశాల యందు లభ్యమము కానిచో ప్రక్క పాఠశాల నుంచి బదిలిచేసుకొని పనులు చేపట్ట వలసినదిగా కోరారు. ఎటువంటి పరిసిత్తులలో జనవరి 27 తేదిలోపల పూర్తిచేసి రోజువారి ప్రగతి తెలియజేయవలయును అని తెలిపినారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, తిమ్మరాజు, మురళి, అగ్రికల్చర్ అధికారి, సి.వనిత, మండల విద్యాశాఖధికారులు దామోధరం, టి.మహేశ్వర రావు, ఇంజనీరు అసిస్టెంట్స్ పాఠశాల ప్రధానోప్యాయులు పాల్గొనారు.

### రాష్ట్ర కాపు బలిజ ఉపకులాల జేపసీగా కుంచె కుమార్

పుంగనూరు, మేజర్ న్యూస్: ఏపీ కాపు బలిజ ఉపకులాల జేఏసీగా పుంగనూరు పట్టణానికి చెందిన కుంచె కుమార్ రాయల్ ని చిత్తూరు జిల్లా కాపు యువజన జేఏసీగా రాష్ట్ర కాపు జేఏసీ అమ్మ శ్రీనివాస్ నాయుడు నియామక ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు. కుంచె కుమార్ మాట్లాడుతూ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



### వాకర్స్‌కు అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్: శ్రీరామ జన్మభూమి అయోధ్యలో



భవ్యమైన,రమ్యమైన రామమందిర నిర్మాణం పూర్తిచేసుకొని ఈ నెల 22న ప్రాణపతిష్టకు చేపట్టనున్న సందర్భంగా దేశవ్యాపితంగా అయోధ్యనుంచి వచ్చిన శ్రీరామ అక్షింతలు వినాయకసాగర్ లోని వాకర్స్ కు వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, శ్రీరామ దూత పొనగంటి భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరామ చిత్రపటానికి పూజలు నిర్వహించి అయోధ్య రాముని ఫోటో కరపత్రం అక్షింతలను వాకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా పొన్నగంటి భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 22న వారి ఇంటిలో 5 దీపాలు వెలిగించి పూజలు చేసి అనంతరం అందరు అక్షింతలను పెద్దలు, పిల్లలు వేసి ఆశీర్వదించాలని కోరారు. హిందువుల చిరకాల కల 500 సంవత్సారాల తరువాత భారత ప్రదాని నరేంద్రమోడీ నాయకత్వంలో నెరవేరుతుందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామ శిలా ప్రాణప్రతిష్ట దేశవ్యాపితంగా దీపావళి ముందుగానే హిందూసమాజం చేసుకొంటుందన్నారు. భారతదేశం వ్యాప్తంగా ఇంటింట రామభక్తులకు అక్షింతలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దశరధ రెడ్డి, కార్యదర్శి బాలాజీ నాయుడు, కోశాధికారి శివారెడ్డి, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటి నగరం, మేజర్ న్యూస్: కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవం

**- వాడవాడలా ఎర్రజెండాల రెపరెపలు**

**- పతాక ఆవిష్కరణలు -ప్రతిజ్ఞలు - సిపిఐ నేత జన మాల గురవయ్య**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రేణిగుంట, కాళహస్తి రూరల్ ఏర్పేడు, కాళహస్తి మున్సిపల్ ప్రాంతాలలో ఘనంగా 99 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగిందని సిపిఐ కాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమల గురవయ్య తెలిపారు, పలుచోట్ల ఆయన ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ కార్యక్రమాలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 98 సంవత్సరాలు పూర్తిచేసుకుని నేడు 99 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సేవలను ఆయన కొనియాడారు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇల్లు లేని పేదలందరిని సమీకరించి తిరుపతి ప్రాంతంలో 26 పార్టీ కాలనీలను ఏర్పాటు చేసి కాలనీలో కనీస వస్తువుల కోసం మౌలిక సదుపాయాల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు సాధించిన ఘనత సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై విరోచిత పోరాటాలకు ఈరోజు దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అనుభవిస్తున్న సంక్షేమ చట్టం సిపిఐ పార్టీ ప్రైవేటు బిల్లు ద్వారా సాధించింది అన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎంతోమంది పేదలకు భూ పోరాటాల ద్వారా భూమిని అందించిందని ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పంచిపెట్టిందని చాలా కాలంగా నివాసం ఉంటున్న ఇండ్లకు పట్టాలు సాధించి పెట్టిందని ఎలాంటి సిపిఐ పార్టీ నేటి 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99 వ సంవత్సరంలో అలిగి పెడుతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు, రేణిగుంట మండలంలో మండల పార్టీ కార్యదర్శి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏర్పేడు మండలంలో మూర్తి ఆధ్వర్యంలో కాళహస్తి రూరల్ ప్రాంతంలో శివ ఆధ్వర్యంలో, కాళహస్తి మున్సిపల్ పట్టణంలో గోపి ఆధ్వర్యంలో 99 వ ఆవిర్భావ సభలు జరిగాయని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నియోజకవర్గం సమితి పక్షాన అభినందనలు తెలియజేశారు.

## విజయవాడ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో చౌడేపల్లి ప్రజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** న్యాయ సమతా విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్లిన ఏర్పేడు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు... ప్రపంచ మేధావి భారతరత్న, అలుపెరుగని దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున 19 ఎకరాల విస్తీర్ణంలో 125 అడుగుల మహా శిల్పం ప్రతిష్టించడం ఎంతో గర్వించదగ్గ విషయం. రాజ్యాంగాన్ని రచించడం వలన ఈరోజు అతని యొక్క సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్ప విగ్రహాన్ని ఆవిష్కరించడం భారతదేశ చరిత్రలోనే మరిచిపోలేని ,మరుపురాని ఘట్టమని తెలియజేశారు. అదేవిధంగా సమాజంలో సమ సమాజ స్థాపనకు ప్రత్యేకమైన చట్టాలను తయారు చేయాలని, దళితులకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరదన గోవిందయ్య, ఉత్తరాది హరిప్రసాద్ వసంతపల్లి శంకరయ్య వెంకటరమణ రామానుజులు శ్రీనివాసులు, సర్పంచ్ కదిరప్ప,నవీన్, తదితర అంబేద్కర్ వారసులందరూ విగ్రహ ఆవిష్కరణకు హాజరయ్యారు.

## సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్

## రేషన్ షాపుల డీలర్ల సమావేశం



**గుడిపాల, మేజర్ న్యూస్ :** గుడిపాల మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు శుక్రవారం మండలంలోని షాపుకు డీలర్లు అందరూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ అందివ్వడంలో జిల్లాలోనే మన మండలం ముందంజ ఉందని రేషన్ షాప్ డీలర్లకు తెలియజేశారు .ప్రతి ఒక్కరూ అవినీతికి పాల్పడకుండా నిరుపేదలకు సక్రమంగా రేషన్ మరియు ముడి సరుకులు సక్రమంగా అంది ఇవ్వాలన్నదే తమ కోరిక అని డీలర్లకు తెలిపారు. ప్రతి ఒక్క డీలరు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క డీలర్ విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించి పేద ప్రజలకు ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్యదేయమని ప్రతి ప్రతి ఒక్క డీలర్ తమ తమ కర్తవ్యాలను సక్రమంగా నిర్వహించాలని అవినీతికి తావు లేకుండా చూడాలని డీలర్లకు సూచించారు. రాజకీయాల అనుగుణంగా ఎవ్వరు పనిచేయకూడదని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, మరియు డిటి కళ్యాణి, ఆర్ ఐ రమా సాయి, మరియు రేషన్ షాప్ డీలర్ల మొదటి లీడర్ మోహన్, రెండవ లీడర్ బాబు, మండలంలోని డీలర్లు అందరూ పాల్గొన్నారు.

### కల్లూరు ఘాట్ రోడ్‌లో మలుపులు నందు

# ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

### సూర్య వార్తకు స్పందించిన కల్లూరు పోలీసులు




**కల్లూరు, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం కల్లూరు ఘాట్ రోడ్ లో అత్యంత మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో జాతీయ రహదారి పైన ప్రమాదాలు జరుగుతున్నాయి అన్న వార్తను సూర్య పత్రికలో ప్రచురించడం జరిగింది. దీంతో స్పందించిన కల్లూరు పోలీసులు కల్లూరు ఘాట్ రోడ్డు మార్గంలో మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో కల్లూరు చిత్తూరు జాతీయ రహదారి మార్గంలో కల్లూరు ఘాట్ రోడ్ మార్గంలో ప్రయాణిస్తున్న ప్రతి వాహనదారులు కల్లూరు పోలీసులు ఏర్పాటుచేసిన ప్రమాద హెచ్చరిక బోర్డులను గమనిస్తూ తమ గమ్యస్థానాలకు చేరటం జరుగుతున్నది. కల్లూరు ఘాట్ రోడ్ మార్గంలో ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రమాద హెచ్చరిక బోర్డులను చూసి కల్లూరు పోలీసులు మనసున్న మహారాజులని అభినందిస్తున్నారు. ప్రతినిత్యం పోలీసులు రోడ్డు ప్రమాదాల్లో ఎవరు మరణించకూడదని కల్లూరు పోలీసులు తీసుకుంటున్న నిర్ణయాల పట్ల ప్రజలు హర్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనాన్ని నడప రాదని, సెల్ఫోన్లో మాట్లాడుతూ గాని, అతివేగంగా వాహనాన్ని నడపరాదని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు జాతీయ రహదారి పైన అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల సెలవులో చిన్నపిల్లలు చాలా జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని అన్నారు. బావులు వద్దకు, చెరువుల వద్దకి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.

## టిటిడి వార్షిక క్రీడలు గ్రౌండ్ మార్పు చేయాలి

**- ఈవోకి ఉద్యోగుల అసోసియేషన్ వినతి**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ప్రతి ఏటా టిటిడి ఉద్యోగులకు నిర్వహించే వార్షిక క్రీడలకు సంబంధించి క్రీడా ప్రాంగణాన్ని మార్పు చేయాలని కోరుతూ టిటిడి ఉద్యోగులు తరపున ఈఓ ధర్మారెడ్డికి తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ వినతి ఇచ్చారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ బహుమతిగా ఇచ్చే నగదును పెంచాలని, క్రీడా దుస్తులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వార్షిక క్రీడలలో సౌకర్యాలను కల్పించాలని అధికారులను కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ మహిళ శిశుసంక్షేమ శాఖామంత్రి ఉషాశ్రీ చరణ్



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ మహిళ శిశుసంక్షేమ శాఖామంత్రి ఉషాశ్రీ చరణ్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో ఏపీ మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.మార్పులు చేర్పులు సీఎం జగన్ ఆదేశానుసారం జరిగిందన్నారు. మా బ్రాండ్ సీఎం జగన్ మాత్రమేనని ఆయనను చూసే మాకు ప్రజలు ఓటు వేస్తారన్నారు. 175/175 టార్గెట్ రీచ్ అవ్వడం ఖాయమన్నారు. ప్రజలు సీఎం జగన్ మోహన్ రెడ్డినే సీఎం చేయాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు, అభివృద్ధి తీసుకెళ్లిన ఘనత సీఎం జగన్ దేనని అన్నారు. సీటు రాని ఎవరిలోనూ అసమ్మతి లేదని అందరూ జగన్ అన్న వెంటే నడుస్తున్నామని స్పష్టం చేశారు.

## పొంచి వున్న ప్రమాదం

**- అంబూరు రోడ్డును యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి : సీఐటీయూ గౌస్ భాషా డిమాండ్**



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్:** ఇటీవల మీచౌంగ్ తుపాను తాకిడికి దెబ్బతిన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులను చేపట్టాలని,ప్రమాదం పొంచి ఉందని,ప్రాణాపాయం జరగక ముందే స్థానిక,మండల, జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని సీఐటీయూ నాయకుడు గౌస్ భాషా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెంచుబాలయ్య, నాగరాజు,ఆనంద్ రెడ్డి,బాబు రెడ్డి, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగి వేమన జయంతి

**- శ్రీకాళహస్తి రెడ్డి సంఘం**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వైయస్సార్ సర్కిల్ వద్ద యోగి వేమన 612వ జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు కేక్ కట్ చేసుకొని సంబరాలు నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా పాల్గొన్న ముఖ్య అతిథులకు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ట్రస్ట్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వేమన విగ్రహారాధనకు, కులాలకు, మతాలకు అతీతమనిఅయన అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అనికొనియాడారు. ఆయన పద్యాలతో జీవిత సత్యాలను ప్రజలకు తెలియజేశారని, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని కీర్తించారు. ఆయనరచించిన ఎన్నో పద్యాలు నేటి ఆధునిక యుగంలో చేపడుతున్న పరిశోధనలకు ఆధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అన్ని రకాలు సమాజ పరిస్థితులకు అద్దం పట్టేలా వేమన పద్య రచనలుసాగాయని, ఇలాంటి కవి ఉండటం తెలుగు ప్రజలకుగౌరవప్రదమని కొనియాడారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోడానికి వేమన పద్యాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ రెడ్డి సంఘం ట్రస్ట్ గ్రామాల్లోని పేదలకు ఆర్థిక సహాయం అందజేసి వారిని తమతో పాటు కలుపుకుని ఈ ట్రస్టు అభివృద్ధికి ప్రతి ఒక్కరు దోహదపడాలని వారు ట్రస్టులోని సభ్యులకు పిలుపుఇచ్చారు.ఈ కార్యక్రమంలో కన్నలి ప్రభాకర్ రెడ్డి భాగ్యలక్ష్మి చెంచు రెడ్డి , గోపాల్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవారి అభిషేక సేవలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం స్వామి వారి అభిషేక సేవలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చిత్తూరు టీడీపీ కార్యాలయానికి ద్విచక్ర వాహనాన్ని వితరణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయానికి రూ.66వేలు విలువ చేసే నూతన టీవీ ఎక్సెల్ 100 ద్విచక్రవాహనాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి మరియు షోరూం అధినేత భక్తవత్సల నాయుడులు శుక్రవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు గారు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంద్ర ప్రకాష్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ మేనేజర్ యుగంధర్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు శాలువా కప్పి సన్మానించి అభినందిందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గా చౌదరి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ప్రభు తేజ,కుమార్ యాదవ్, శోభన్, గురేష్, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం చేసిన టిడిపి శ్రేణులు

### పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 180వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పేద ప్రజలు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. బెంగళూరు వాస్తవ్యులు బీవీ స్కూల్ యజమాని బాలాజీ వారిచే అన్నా క్యాంటీన్‌కు భోజనం విస్తరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, జై చంద్ర, రవి నాయుడు, కార్యదర్శి కిట్టు , శివారెడ్డి ఆనంద్ చౌదరి,మండల ప్రచార కార్యదర్శి కిట్టు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకే నవ సోషలిజం పార్టీ ఏర్పాటు

### జాతీయ అధ్యక్షులు పాకాల ఆనందం

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** సమసమాజ స్థాపన కోసం నవ సోషలిజం పార్టీ ఆవిర్భావం చేశామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు పాకాల ఆనందం తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు, సమానత్వం లభించాలని, కులమతాలు, రాజకీయాలకు అతీతంగా నవ సోషలిజం పార్టీ ఏర్పాటు చేశామన్నారు. మహాత్మా గాంధీ, నేతాజీ, చంద్రబోస్, కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే వంటి వారిని ఆదర్శంగా చేసుకొని మంచి లక్ష్యంతో పార్టీ కార్యకలాపాలు సాగేలా కార్యచరణ చేశామన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సమాన స్థాయిలో హక్కులు సాధించుకోవడానికి నవ సోషలిజం పార్టీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు సూరిబాబు రెడ్డి, రఘుబాబు, ప్రభాకర్ పాల్గొన్నారు.



## జనసేన పార్టీని ఆదరించండి - కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం 10 వ వార్డు కైకాల వీధి నందు పట్టణ కార్యదర్శి హేమంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా ప్రారంభించారు. కైలాల వీదిలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదు సుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికలల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ఈ 5 సంవత్సరాలల్లో పట్టణంలో అభివృద్ధి శూన్యం, విఫరీతంగా పెంచిన రేట్ల వల్ల పట్టణంలో మహిళలు ఇబ్బందులు పడుతున్నట్టు మహిళలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే రేట్లన్ని సరలీకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్,ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, నాయకులు శారద, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, హేమంత్ గౌడ్, గురవయ్య, చిన్న మునయ్య, రాజేష్, సురేష్, జనసైనికులు దినేష్, పవన్, బాలు తదితరులు పాల్గొన్నారు.



### మాన్యం భూములలో ఎటువంటి నిర్మాణాలు

# చేయకూడదన్నారు

### - నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** చౌడేపల్లి పట్టణం నందు బస్టాండ్‌లో, ఆర్టిసి బస్టాండ్ సమీపంలో గల దేవాదాయ శాఖకు సంబందించిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం చౌడేపల్లి సర్వే నెంబర్ 180/8ఎ నందు 3.94 సెంట్లు,శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం గోసల కురప్పల్లి గ్రామం,చౌడేపల్లి మండలం,నందు సర్వే నెంబర్ 178/1 లో 0.10 సెంట్లు, 178/2లో 0.21 సెంట్లు,179/3 లో 0.05 సెంట్లు,179/3 లో 0.19 సెంట్లు,180/2 లో 1.59 సెంట్లు భూములలో ఎటువంటి క్రయ విక్రయాలు చేయకూడదని గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వహణ అధికారి కమలాకర్ రావు బుధవారం దేవాదాయ మాన్యం భూములను పరిశీలించి, సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఈ విషయం పైన మా నేటిదినపత్రిక సూర్య ప్రతినిధి ప్రస్తుతం నిర్మాణం లో ఉన్న భవనముల పరిస్థితి ఏమిటి?,పూర్తిగా నిర్మించిన వాటి పరిస్థితి ఏమిటని అడుగగా దానికి స్పందించిన గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈ.ఓ కమలాకర్ రావు మాట్లాడుతూ ఎవరెవరైతే దుకాణాలు,ఇంటి నిర్మాణాలు చేశారో వాటిని కొలతలతో సహా కొలిచి వాటికి దేవస్థానం తరపున అద్దె వసూలు చేస్తామని,ప్రస్తుతం నిర్మాణం లో ఉన్నవాటిని నిలుపుదల చేశామని అలా కాకుండా శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానము భూములు,శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానము భూములలో ఎటువంటి ఆక్రమణ జరిగినా,క్రయవిక్రయాలు జరిగినా అట్లు జరిపిన వారిపైన దేవాదాయ శాఖ వారు కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన అన్నారు. ఐతే ప్రస్తుతం నడుస్తున్న రాజకీయ నేపత్యంలో నిర్మాణాలు పుంజుకున్నాయి.రాజకీయ నాయకులకు తలొగ్గి నిర్మాణాలు నిలుపుదల చేస్తారా? సదరు భూములలో గల అక్రమ భవనాలను దేవాదాయ శాఖ తమ ఆధీనం లోకి తీసుకుంటుందా? అంటూ ప్రజలనుండి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ సమస్య పైన దేవాదాయ శాఖ ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

## ఆర్థిక బకాయిలు చెల్లించండి : యుటిఎఫ్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలన వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద యూటీఎఫ్ నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ 12వ పిఆర్సి విధి విధానాలు నిర్ణయించక ప్రభుత్వం మీనవేశాలు లెక్కిస్తోందని మండిపడ్డారు. వెంటనే విధి విధానాలు నిర్ణయించి, నివేదిక వచ్చేంతవరకు 30 శాతం ఇంటీరియర్ రిలీఫ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సరెండర్ లీవులు, ఎన్ క్యాష్ మెంట్ బకాయిలను కూడా కోరారు. మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లు, పెన్షనర్ల ఫైనల్ పేమెంట్లు చెల్లించాలనీ, పిఎఫ్ సైట్ ను వెంటనే పునరుద్ధరించాలనీ, పిఎఫ్ కి సంబంధించి చందాలు, వడ్డీలు, సకాలంలో చెల్లించేలా, పిఆర్సిడిఏ అరియర్స్ ను జమ చేయాలని సూచించారు. అదే విధంగా సిపిఎస్ కు సంబంధించి ఉద్యోగ ఉపాధ్యాయుల చందాలు, పిఆర్సిడిఏ అరియర్ల నగదు, సిపియస్ ఖాతాలలో జమ చేయడం, అదేవిధంగా ప్రభుత్వ షేర్ ను కూడా వారి వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కె మోహన్ బాబు, సి వెంకట కృష్ణ, ఓ విజయ్ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు జి శ్రీనివాసులు, ఆడిట్ కమిటీ సభ్యులు పి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 21న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమాఖ్య, తిరుపతి బ్రాహ్మణ సమాజం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21న బైరాగి పట్టణంలోని శ్రీ వైఖానస ఆశ్రమం ఆవరణలో రాష్ట్రవ్యాప్త బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు తిరుపతి బ్రాహ్మణ సమాజం కార్యదర్శి కొత్తపల్లి అజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు మంచి ఆదరణ లభిస్తోందని, సంబంధాలు వెతుక్కోవలసిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులు ఈ వివాహ పరిచయ వేదికను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 500 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 60 సంవత్సరాల నిండిన బ్రాహ్మణ దంపతులకు షష్టిపూర్తి, 70 ఏళ్లు నిండిన దంపతులకు భీమరథ శాంతి, 80 ఏళ్లు నిండిన దంపతులకు సహస్ర చందన దర్శన కార్యక్రమాలు చేస్తున్నామ న్నారు. సంబంధం కుదుర్చుకున్న వారిలో నిరుపేద బ్రాహ్మణుల కుటుంబాలను ఎంపిక చేసి ఉచిత వివాహాలు జరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బ్రాహ్మణ సమాజం నాయకులు వేదం హరిప్రసాద్, రామశర్మ, శ్రీనివాస్, చక్రపాణి పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వైయస్సార్ పార్టీ నేతలు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం పొయ్య పంచాయతీ, సింగమాల పంచాయతీ, లింగమ నాయుడు పల్లి పంచాయతీ, ప్రజలు .. దేశానికి వన్నె తెచ్చిన నాయకుడు సామాజిక న్యాయం కోసం మహ శిల్పికి విజయవాడ నడిబొడ్డున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహనీయుడు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి స్వచ్చందంగా మహనీయుడు ఆవిష్కరణకు విజయవాడకు బయలుదేరిన శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల ప్రజలు ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చేసిన వైసిపి సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

### - యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెపై అనేక బెదిరింపులకు పాల్పడినా అంగన్వాడిల సమ్మె 39వ రోజు కొనసాగుతున్నది. చివరగా ప్రభుత్వం టెర్మినేషన్ పేరుతో బెదిరింపులు దిగడాన్ని మానుకోవాలని శుక్రవారం కార్వేటినగరంలో జరిగిన సమావేశంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను తొలగిస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నోటీసులకు సమాధానాలు ఇచ్చినప్పటికీ ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. అధికారులు కూడా రెట్టింపు ఉత్సాహంతో బెదిరిస్తూ ఈరోజు మధ్యాహ్నం లోపు అందరూ జాయిన్ కావాలని లేకపోతే అందరికీ టెర్మినేషన్ ఇస్తామని తర్వాత మిమ్మల్ని ఎవరూ కాపాడలేరని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. స్వచ్ఛందంగా ఎవరైనా సమ్మె విరమించి విధుల్లోకి హాజరవుతే తప్ప బెదిరింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఉన్నట్లుండి అంగన్వాడీ లపై ఎందుకు ప్రేమ చూపిస్తూ ఉన్నారో అంగన్వాడీలు అర్థం చేసుకుంటారని తెలిపారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులతో మరియు అధికారులు జిల్లాలో కొంతమందిని భయపెట్టి బలవంతంగా విధుల్లోకి హాజరుపరుచుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టు డైరెక్టర్ సిడిపిఓలను తన గుప్పిట్లో పెట్టుకొని అంగన్వాడీల ను బెదిరింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనరసమ్మ,కె.మమత నాయకులు యువరాణి,భాను, ముని యాదవ్ లతో అంగన్వాడీలు పాల్గొన్నారు.

సూర్య

శనివారం
20 జనవరి 2024

## కులగణనలోప్రతి ఇల్లు సర్వే చేయండి

### కమిషనర్ హరిత



మాట్లాడుతున్న కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి కుల గణన కోసం పక్కా సర్వే నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులకు ఇచ్చారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నేటి నుండి పది రోజుల పాటు ఇంటి ఇంటికి వెళ్ళి సచివాలయ సిబ్బందిచే కుల గణన సర్వే చేయించాలని, కులాల వారి జనాభా, వారి ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక పురోగతి నమోదు చేపట్టాలన్నారు. ఈ కులగణన ద్వారా అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రజా పథకాలు లబ్ది చేకూర్చడానికి, పథకాలు సక్రమంగా అమలు పరచి తద్వారా సామాజిక న్యాయాన్ని పెంపొందించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ఇటీవల ప్రాంతీయ స్థాయి సదస్సును నిర్వహించామని, వివిధ వర్గాలకు సంబంధించిన మేధావులు పాల్గొని వారి అభిప్రాయాలను తెలిపారన్నారు. కుల గణన నిర్వహణపై విస్తృత స్థాయి అవగాహన ప్రచారం కూడా చేయడం జరిగిందన్నారు. కుల గణన జరుగు రూట్ మ్యాప్, రోజువారీ సర్వే షెడ్యూల్ వార్డు సచివాలయము నందలి నోటిసు బోర్డు నందు ప్రదర్శించాలన్నారు. నగరంలోని అన్ని వార్డుల్లో కుల గణన నిర్వహణ అన్ని గృహాలు వేటిని విస్మరించకుండా గణన చేయాలని అన్నారు. వసతి గృహములు, వృద్దా ఆశ్రమములు మొదలైనవి గణన చేయునపుడు ప్రత్యేక శ్రద్ధ వహించి డూప్లికేట్ జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కులగణన నిర్వహించెందుకు ప్రభుత్వంచే రూపొందించిన యాప్ నందు వివరాలు నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ రెవెన్యూ ఆఫీసర్లు కే.ఎల్.వర్మ, సేతుమాధవ్, సూపర్డెంటులు, ఆర్.ఐలు పాల్గొన్నారు.

## నెమలిని అటవీశాఖకు అప్పచెప్పిన కాణిపాకం పోలీసులు



నెమిలిని స్వాదీనం చేస్తున్న అటవీ శాఖ అధికారులు

**ఐరాల,(మేజర్‌న్యూస్):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం తవణంపల్లి మండలం ఈచనేరి గ్రామసమీపంలో ఉన్న ఆటవీప్రాంతం సమీపం రహదారిలో కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సందర్శనార్థం తరలివస్తున్న భక్తులకు గాయంతో ఉన్న నెమలి కనిపించింది. ఈనెమలని భక్తులు కాణిపాకం పోలీసులు కుఅందజేశారు. చిత్తూరు వెస్ట్ సి ఐ రవిశం కర్ రెడ్డి ఆదేశాలు మేరకు కాణిపాకం ఎ ఎస్ ఐ సుజాత చిత్తూరు అటవీశాఖ అధికార్లుకు అప్పగిం చారు.

## స్వచ్ఛ తీర్థం-ఆలయ శుద్ధి కార్యక్రమం

**ఐరాల,(మేజర్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఆదేశాలు మేరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛ తీర్థం ఆలయ శుద్ధి కార్యక్రమంలో భాగంగా కాణపాకంలో ఐదువ రోజు శుక్రవారం కార్యనిర్వహణాధికారి పరిపాలన భవనం,ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ కార్యాలయం,సబ్ స్టేషన్ తదితర ప్రాంతాలలో పరిశుభ్రత చేశారు. ఈ కార్యక్రమములో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు, ఎఈఓ లు ఎస్వీ కృష్ణారెడ్డి, సూపర్ డెంట్లు వాసు,కోదండపాణి, శానిటేషన్ ఇన్ స్పెక్టర్ తిరుమల గిరిబాబు,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం నైపుణ్యాభివృద్ధిలో శాస్త్రీయ ప్రణాళిక



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో ఆరోగ్యం నైపుణ్యాభివృద్ధి శాస్త్రీయ ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ డెవలప్మెంట్ డైలాగ్' పై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య, నైపుణ్యాల అభివృద్ధి విషయాలపై వక్తలు ప్రసంగించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన యస్వీయూ ఉపకులపతి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పాక్షికంగా ఫీ రీయింబర్స్మెంట్ సౌకర్యం కల్పించేదని, నేడు అట్టడుగు వర్గాలకు విద్య అందించాలనే లక్ష్యంతో పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అందిస్తుందన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా ప్రవేశ పెట్టిన నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్స్, సింగిల్ మేజర్ సబ్జెక్టు ఎంపిక వంటివి సమీప భవిష్యత్తులో విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపకరిస్తాయన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన వక్త ఆచార్య బి. రంగారెడ్డి ఆరోగ్య సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ సాధించిన అభివృద్ధి'గురించి మాట్లాడారు. పలుదేశాలు, అనేక రాష్ట్రాల్లో ఆరోగ్య సంరక్షణలో పద్ధతులను గమనించానని, ఆంధ్రప్రదేశ్ లో కూడా గమనించానని, కోవిడ్ ముందు తర్వాత ఆరోగ్య విషయంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. శారీరక సమస్యలతో పాటు మానసిక ఆరోగ్యం దెబ్బతిన్న వారు పెరుగుతున్న తీరును గమనించాలన్నారు. ఈ రాష్ట్రంలో కోవిడ్ అవసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఆక్సిజన్ సౌకర్యం వుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలో క్యూబా ముందున్నదని,ప్రాథమిక , ద్వితీయ, తృతీయ ఆరోగ్య కేంద్రాల సంరక్షణలో ఆంధ్ర ప్రదేశ్ ముందున్నదని, నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం 16,852 కోట్ల రూపాయలతో వైద్య కేంద్రాలను వృద్ధి చేయడాన్ని గుర్తు చేశారు.ప్రతి పార్లమెంటు ఏరియాలో 8480 కోట్ల రూపాయల వ్యయంతో ఒక మెడికల్ కాలేజీ ఉండేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రంలో 'ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం' వినూత్న ఆలోచన అని, ప్రతి నెల రెండు సార్లు ప్రతి ఇంటికి వాహనంలో వచ్చి వైద్యులు పరీక్షలు చేస్తారని,దీని ఫలితాలు త్వరలో అందబోతున్నాయన్నారు.ఆరోగ్యం లేకుండా ఏ దేశం ప్రగతి సాధించలేనిది, త్వరలో ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా అడుగులేస్తున్న ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ముందుకు తీసుకెళ్లడాన్ని గుర్తుచేశారు.తిరుచిరాపల్లి , ఐ ఐ యం ఆచార్యులు శ్రీ కృష్ణ మధుమోహన్ 'ఆంధ్రప్రదేశ్ లో స్కిల్ డెవలప్మెంట్ చొరవ' అనే అంశంపై మాట్లాడారు.యువత వైద్య గురించి కాకుండా ఉపాధి గురించి ఆలోచిస్తుందని , అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో స్కిల్ డెవలప్మెంట్ గురించి రకరకాల పద్ధతులను ప్రవేశపెట్టారని అన్నారు. యువత అధిక సంఖ్యలో వున్న భారతదేశంలో వారిలో నైపుణ్యాల వెలికి తీయడం కోసం రకరకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నైపుణ్యాల అభివృద్ధి అంటే అనేక ఉద్యోగాల కల్పన మాత్రమే కాదని, అనేక చేతులు, మెదళ్లు కలసి చేసే నేర్పిన తనంతో కూడిన పని అన్నారు.భారతదేశంలో ,ఆంధ్రప్రదేశ్ 2024లో ఉపాధి కల్పనలో మూడవ స్థానంలో వుందని, స్త్రీ, నిరుద్యోగ యువత, విద్యార్థులపై నైపుణ్యాల వెలికి తీసే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం దృష్టి సారించిందని అన్నారు.స్కిల్ హబ్స్ (పార్లమెంటు పరిధిలో) స్కిల్ కాలేజ్ ( అసెంబ్లీ పరిధిలో)స్కిల్ స్పోక్స్ (ఇండస్ట్రియల్ ఏరియా), స్కిల్ ఇంటర్నేషనల్ ( విదేశాల్లో)వంటి నాలుగు విభాగాలను రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులకు 75% ప్రాధాన్యతను ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం విధానాలు రూపొందించిందన్నారు. యస్. సి., యస్. టి. విద్యార్థులకు ఇంగ్లీష్ ,కమ్యూనికేషన్ , సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.ఇప్పటి వరకు 1,39,093 విద్యార్థులు ట్రైనింగ్ పొందారని దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని యస్వీయూ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య అప్పారావు నిర్వహించగా, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, పాలకమండలి సభ్యులు ఆచార్య సుగుణమ్మ, ఆచార్య సుమకిరణ్, డా సురేంద్ర నాథ్ రెడ్డి, డా మంజుల, డా నారాయణ బాబు, జ్యోతి, యస్వీయూ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య నరసయ్య, ఆచార్య దామోదర్ రెడ్డి , ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### పుంగనూరులో

## సినీ సంక్రాంతి సందడి

**విజేతలకు సినీ తారల చేతుల మీదుగా బహుమతులు**

**పుంగనూరులో సందడి చేసిన తమన్నా, సింగర్ సునీత, యాంకర్ సుమ..**

**వచ్చే ఏడాది భారీ ఎత్తున పోటీలు - రామచంద్ర యాదవ్**

**400 మంది ఆడపడుచులకు బహుమతులు అందజేత**

**పుంగనూరు, మేజర్ న్యూస్:**పుంగనూరులో ప్రముఖ సినీ నటి తమన్నా, యాంకర్ సుమ, నేపథ్య గాయని సునీత తదితరులు సందడి చేశారు. భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా పుంగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోటీల విజేతలకు శుక్రవారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. విజేతలకు ప్రముఖ సినీ నటి తమన్నా, సింగన్ సునీత, యాంకర్ సుమ చేతుల మీదుగా బహుమతులు, కానుకలు అందజేశారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పండుగ సంక్రాంతి, ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని తమన్నా అన్నారు. వచ్చే ఏడాది కూడా ఇక్కడి సంక్రాంతి వేడుకలో తాను తప్పక పాల్గొంటానని తెలిపారు. వచ్చే ఏడాది మరింత భారీగా ఆర్ సీవై నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా బొడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ,భగవంతుడు ఆశీర్వదిస్తే వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాలను రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా భారీ ఎత్తున పుంగనూరులో నిర్వహిస్తామని తెలిపారు. తాము ఇచ్చిన చిన్న పిలుపునకు నియోజకవర్గంలోని వందలాది మంది ఆడపడుచులు స్పందించి ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారని, వారందరికీ ధన్యవాదుల తెలిపారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగు నివ్వాలని ఆకాంక్షించారు. సంక్రాంతి అంటే రైతుల పండుగ, కావున సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మంచి పంట పండాలని, మహిళందరికీ సౌభాగ్యం అందించాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగకు పుంగనూరులో ఒక ప్రత్యేకత ఉందన్నారు. సంక్రాంతి రోజు నుండి నెల రోజుల పాటు ఇక్కడి గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొని ఉంటు ందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తాము నిర్వహించిన ముగ్గుల పోటీకి వేలాది మంది ఆడప డుచులు, మహిళలు పాల్గొన దంపై సంతోషాన్ని వ్యక్తం చేశా రు. ఇంకా భారీ ఎత్తున పోటీలు నిర్వహించాలని భావించినప్పటికీ పుంగనూరు నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ముగ్గుల పోటీలు మాత్రమే నిర్వహించడం జరిగిందన్నారు. ఆ కారణాలు ఏమిటి అనేది తాను ఇప్పుడు చెప్పదల్చుకోలేదని, అందరికీ తెలుసునని అన్నారు. వచ్చే ఏడాది భారీ ఎత్తున సంక్రాంతి సందర్భంగా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు, రైతులకు ఎద్దుల పోటీలు, యువతకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తామని రామచంద్ర యాదవ్ చెప్పారు.

విజేతలకు బహుమతులు, కానుకలు!

మొదటి బహుమతిగా ఏడుగురికి ఒక్కొక్కరికి రూ. 50,116లు చొప్పున బహుమతి అందజేశారు. పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలో మొదటి బహుమతి వసంత కుమారి, పుంగనూరు రూరల్ మండలం నుండి జే లోహిత, చౌడేపల్లి మండలం నుండి ఆర్ కుసుమ, సోమల మండలం నుండి బి చిన్న రెడ్డమ్మ, సదుం మండలం నుండి డి అనసూయ, పులిచర్ల మండలం నుండి ఎం హేమలత, రొంపిచర్ల మండలం నుండి జి రెడ్డి రేణుక లకు మొదటి బహుమతి అందజేశారు. ఆ తర్వాత ద్వీతయ బహుమతి మండలానికి ముగ్గురు చొప్పున మొత్తం 21 మందికి రూ. 25,116లు చొప్పున, తృతీయ బహుమతి మండలానికి 9 చొప్పున మొత్తం 63 మందికి రూ.5,116లు చొప్పున నగదు బహుమతి అందజేశారు. అలానే పోటీలో పాల్గొన్న ప్రతి ఆడపడుచుకూ సంక్రాంతి ప్రత్యేక కానుకలు అందించారు.

ఈ పోటీలను రామచంద్ర యాదవ్ వినూత్నంగా నిర్వహించారు. భోగి రోజు ఈ నెల 14న న మహిళలు వాళ్ల ఇంటి ముంగిట ఆకర్షనీయ ముగ్గు వేసి, ముగ్గుతో సెల్ఫీ దిగి, ఆ సెల్ఫీ మరియు వారి ఐడెంటిటీ కార్డుని మండలాల వారీగా ఇచ్చిన ఫోన్ నెంబర్ లకు వాట్సప్ ద్వారా పంపగా, విజేతలను ఎంపిక చేశారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుపతి మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో డీఐజీ అమ్మిరెడ్డి, టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మద్దాలి గిరిధర్ రావులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.



